

# వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య మహాసభ వారి ఆధ్వర్యంలో పేద పిల్లలకు వస్త్రాలు పంపిణీ





ఇల్లందు( అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డా రాజు )ఉగాది పండుగ రోజున విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా ఒక బృహత్తర మైన కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారీ పిలుపు మేరకు వాసవి క్లబ్  ఆర్యవైశ్య మహాసభ ఇల్లందు వారి ఆద్వర్యం లో 30 మంది పేద పిల్లలకు స్థానిక సబ్ జైల్ బస్తీ లోని సాయి బాబా ఆలయం నందు దుస్తుల వితరణ చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్, ప్రధాన కార్యదర్శి సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు  ముఖ్య అతిధులుగా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వరరావు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అర్వపల్లి రాధాకృష్ణ, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పుల్లూరు సతీష్ కుమార్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలుగురి మధుబాబు, సైఫా రాజశేఖర్, ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, జిల్లా లీగల్ అడ్వైజర్ తాటిపల్లి సుబ్బారావు, మండల యువజన అధ్యక్షుడు నరేంద్రుల అనుబాబు వాసవి క్లబ్ గౌరవ సలహా దారులు కటకం సత్యనారాయణ, గౌరిశెట్టి కృష్ణ, కటకం సుమన్ పాల్గొన్నారు.

## జోన్ చైర్మన్ పుల్లూరు సతీష్ కుమార్ గారు క్లబ్ విజిట్



 జోన్ చైర్మన్ విజిట్లో భాగంగా వాసవి క్లబ్ వి106ఎ జోన్ చైర్మన్  పుల్లూరు సతీష్ కుమార్ గారు ఇల్లందు వాసవి క్లబ్ ను సందర్శించి క్లబ్బు  సేవా కార్యక్రమాలను, క్లబ్ గుడ్ స్టాండింగ్ ను, క్లబ్ రికార్డ్స్ ను, పరిశీలించి వారి జోన్ పరిధిలో ఇల్లందు క్లబ్ చాలా అద్భుతంగా పని చేస్తుందని, ఇంటర్నేషనల్ లెవెల్ లో కూడా ఇల్లందు ను మొదటి వరుసలో ఉంచాలని సూచించారు, దానికి పూర్తి సహాయ సహకారాలు ఇంటర్నేషనల్ లెవల్లో తీసుకొచ్చేలా ప్రయత్నిస్తానని తెలియజేశారు

# కార్పొరేట్ సంస్థల దాహం తీర్చేందుకే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం




ఇల్లందు (అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డా రాజు ) హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో కార్పొరేట్ సంస్థల దాహం తీర్చేందుకే హెచ్ సి యు భూముల వేలం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ అన్నారు.సోమవారం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో పి డి యస్ యూ ముఖ్యుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయం లో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పుతోందని తక్షణమే హెచ్ సి యూ భూముల వేలం వేయడాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు తమ భావప్రకటన, స్వేచ్ఛ ను ప్రకటించుకునే హక్కు లేకుండా గొంతు నొక్కుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివారం విశ్వవిద్యాలయంలోకి పోలీసులను పంపించి జేసిబి లతో భూమిని కబ్జా చేస్తుంటే అడ్డుకునేందుకు వెళ్లిన విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తించడం దాడి చేయడం జరిగిందని ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులపై లేడీ కానిస్టేబుల్ లేకుండానే వాళ్లను బ్రాండ్లలో చూసి అసభ్యకరంగా పోలీసులు ప్రవర్తించారని అన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న పి డి యస్ యూ హెచ్ సి యూ అధ్యక్షుడు నాగరాజు ను స్టూడెంట్ యూనియన్ నాయకులను,ఇతర విద్యార్థి సంఘాల నాయకులను, విశ్వవిద్యాలయ విద్యార్థులను అరెస్టు చేస్తే మాదాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం హేయమైనా చర్య అని ఈ ఘటనను పి డి యస్ యూ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హెచ్ సి యూ భూముల కబ్జాను వెంటనే ఆపి వెనక్కి వెళ్లాలని లేనిపక్షంలో విద్యార్థులు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.సాయి,ఎ.పార్థసారథి, గంగాధర గణేష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





ఇల్లందు ఎన్ 45 న్యూస్: ఇల్లందులో ముస్లింలు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థన చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గా వద్ద



కు ఇల్లందు ఎమ్మెల్యే  కనకయ్య వెళ్లి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అనంతరం ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మనిషిలోని చెడు భావనలని, అధర్మాన్ని ,ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని ఎమ్మెల్యే కనకయ్య చెప్పుకొచ్చారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనది, రంజాన్ పండుగ సామరస్యానికి,  సర్వ మానవ సమానత్వానికి, కరుణకు దాతృత్వానికి ప్రతీక అల్లాహ్ః దీవెనలతో ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరారు.ఎమ్మెల్యే  వెంటకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, బొల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పూణెం సురేందర్, డి శివకుమార్, ఉల్లింగ సతీష్, నవీన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



ఇల్లందు ఎన్ 45 న్యూస్:రంజాన్ సందర్భంగా పట్టణంలో ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో నమాజ్ చేశారు. నెల రోజుల ఉపవాస దీక్షలను పూర్తి చేసుకున్న వీరు ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం పిల్లలు, పెద్దలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ శాఖ మాజీ అధ్యక్షుడు దిండి గల రాజేందర్ వివిధ పార్టీల నాయకులు ఈద్గా మసీదులకు వెళ్లి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు.





# సేమియా ,తేనేటి విందు...

# పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య









ఇల్లందు ఎన్ 45 న్యూస్- పవిత్ర "రంజాన్" పర్వదినాన ఎక్త హౌస్ టీమ్ మెంబర్ "" ఎస్ కే.మునాఫ్ పిలుపుమేరకు ఇల్లందు 'ఎమ్మెల్యే కోరం కనకయ్య కార్యక్రమానికివిచ్చేసి 'మడత వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో సేమియా తేనెటీ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు, పలువురు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పలు రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం సోదరులు కార్యక్రమానికి హాజరయ్యారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎక్త హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.